Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

స్పాట్ ఎడిషన్

epaper.telanganaveena.com | హైదరాబాద్ | సోమవారం | 02..09. 2024

## రానున్న 12 గంటల్లో బలహీనపడనున్న వాయుగుండం



తెలంగాణవీణ హైదరాబాద్: ఇవాళ రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం
కొన్ని జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ
మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
రానున్న 12 గంటల్లో బలహీనపడనున్న వాయుగుండం
ఇవాళ హైదరాబాద్ నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం

# మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణవీణ హైదరాబాద్: వరదల వల్ల చనిపోయిన మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం రూ.5 లక్షలకు పెంచి ఇవ్వనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వర్షాలు, వరద సాయంపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. "భారీ వర్షాలు ఉన్నచోట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. జిల్లాలోని కలెక్టరేట్‌లలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలి. కమాండ్ కంట్రోల్ సెంటర్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలి. భారీ వర్షాల నేపథ్యంలో 8 పోలీసు బెటాలియన్లకు ఎన్డీఆర్ఎఫ్ తరహా శిక్షణ ఇవ్వాలి. ప్రజలకు జరిగిన నష్టంపై అధికారులు తక్షణమే స్పందించాలి. చనిపోయిన పశువులు, మేకలు, గొర్రెలకు పరిహారం పెంచాలి. వరద నష్టంపై కేంద్రానికి సమగ్ర నివేదిక అందించాలి" అని రేవంత్‌రెడ్డి తెలిపారు. సహాయక బృందాలు చేపడుతున్న చర్యలపై అధికారులతో సీఎం చర్చించారు. పంటనష్టం వాటిల్లిన ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



వరద బాధితులకు వెంటనే సహాయం అందించాలని ధర్నా చేస్తున్న రేవంత్ రెడ్డి



# ఆప్ ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్ అరెస్ట్






తెలంగాణ వీణ, జాతీయం : ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్ అనుమానమే నిజమైంది.. సోదాల పేరుతో సోమవారం ఆయన ఇంటికి చేరుకున్న ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు చివరకు ఆయనను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. నాటకీయ పరిణామాల మధ్య, ఇంటిముందు భారీగా బలగాలను మోహరించి ఆయనను తరలించారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు నియామకాల్లో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలపై అమానతుల్లా ఖాన్ ను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. సోమవారం ఉదయం ఏడు గంటలకే అమానతుల్లా ఖాన్ ఇంటికి ఈడీ అధికారులు చేరుకున్నారు. సోదాలకు సంబంధించి జారీ అయిన వారెంట్ చూపుతూ తలుపులు తెరవాలని కోరారు. మెయిన్ డోర్ తెరిచినా గ్రిల్ లాక్ చేయడంతో అధికారులు ఇంట్లోకి వెళ్లలేకపోయారు. ఈ సందర్భంగా ఈడీ అధికారులకు, ఆప్ ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్, ఆయన కుటుంబ సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. తనను అరెస్టు చేయడానికే వచ్చారంటూ అమానతుల్లా ఖాన్ ఆరోపించగా.. అలా ఎందుకు అనుకుంటున్నారంటూ ఈడీ అధికారి ఒకరు ఎదురు ప్రశ్నించారు. దీనిపై మండిపడ్డ ఎమ్మెల్యే.. అరెస్టు చేయడానికి కాకుంటే మూడు గదులు ఉన్న ఇంట్లో ఏం సోదాలు చేయడానికి వచ్చారంటూ అధికారులను నిలదీశారు.కేన్సర్ పేషెంట్ అయిన తన అత్తగారు ఇంట్లో ఉన్నారని, నాలుగు రోజుల కిందటే తనకు ఆపరేషన్ అయిందని చెప్పినా వినిపించుకోలేదని ఫైర్ అయ్యారు. నాలుగు వారాల గడువు కావాలని కోరినా తిరస్కరించారని, కనీస మానవత్వం కూడా చూపడంలేదని అధికారుల తీరును ఎమ్మెల్యే తప్పుబట్టారు. ఈడీ అధికారులకు, ఎమ్మెల్యేకు మధ్య జరిగిన వాగ్వాదానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## నేడు పవన్ కల్యాణ్ పుట్టినరోజు...

### ట్వీట్ చేసిన చంద్రబాబు..!



తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో : ఏపీ డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్ కల్యాణ్ నేడు (సెప్టెంబరు 2) పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ కు సీఎం చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. "ప్రజా జీవితంలో నిబద్ధతతో ఉండే నాయకుడిగా ఆయన మరిన్ని మైలురాళ్లు దాటాలని ఆకాంక్షిస్తున్నాను. చలన చిత్ర సీమలో తిరుగులేని కథానాయకుడిగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న పవన్ కల్యాణ్... రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, అందుకు ఆ భగవంతుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశిస్తున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. అంతేకాకుండా, పవన్ తో తాను కలిసున్న ఫొటోను కూడా పంచుకున్నారు.

## వందలాది బసు సర్వీసులు, 432 రైళ్ల రద్దు



తెలంగాణ వీణ, హైదరాబాద్ : ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దక్షిణ మధ్య రైల్వే ఇప్పటి వరకు 432 రైళ్లను రద్దు చేసింది. 140 రైళ్లను దారి మళ్లించగా, 13 రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్టు అధికారులు తెలిపారు. రద్దు చేసిన రైళ్లలో పలు సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు ప్యాసింజర్ రైళ్లు కూడా ఉన్నాయి. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని దక్షిణ మధ్య రైల్వే కోరింది. మరోవైపు, భారీ వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతినడం, కొట్టుకుపోవడం, నీళ్లు చేరడంతో హైదరాబాద్–విజయవాడ మధ్య రోడ్డు రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. తెలంగాణ ఆర్టీసీ ఇప్పటి వరకు 560కిపైగా సర్వీసులను రద్దు చేసింది. ఖమ్మం జిల్లాలో 160, వరంగల్‌లో 150, రంగారెడ్డి జిల్లాలో 70కిపైగా బస్సులను నిలిపివేసినట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

## ఆపరేషన్ భేడియా



తెలంగాణవీణ జాతీయం :ఉత్తరప్రదేశ్ వణికిస్తోంది. గత కొన్ని నెలలుగా దాడుల్లో పలువురు ప్రాణాలు అధికారులు ముమ్మర వేట పట్టుకోగా.. మిగతా వాటికోసం చిన్నారుల మూత్రంతో తడిపిన మొత్తం ఆరు తోడేళ్లతో కూడిన అధికారులు.. 'ఆపరేషన్ భేడియా పట్టుకున్నారు. మిగతా రెండింటిని చేస్తున్నారు. రంగురంగుల టెడ్డీ తోడేళ్లు విశ్రాంతి తీసుకుంటున్న మనిషి వాసనలా భ్రమింపజేసి వాటిని తోడేళ్లు ఎప్పటికప్పుడు వాటి వేటకు వెళ్లి తెల్లారేసరికి వాటిని నివాసప్రాంతాల నుంచి ఆకర్షించేలా ప్రయత్నాలు చేస్తున్నాం. ఎక్కువగా దాడులు చేస్తున్నాయి. లోని బహరాయిచ్ జిల్లాను తోడేళ్ల గుంపు మహసి ప్రాంతంలోని ఈ జీవాల వరుస కోల్పోయారు. దీంతో ఈ తోడేళ్లకోసం సాగిస్తున్నారు. ఇప్పటికే నాలుగు జీవాలను తీవ్రంగా గాలిస్తున్నారు. ఈ క్రమంలో రంగుల బొమ్మలను వీటికి ఎరగా వేస్తున్నారు. గుంపు సంచరిస్తోందని గుర్తించిన అటవీశాఖ లో భాగంగా ఇప్పటివరకు నాలుగింటిని బంధించేందుకు వినూత్న ప్రయత్నాలు బొమ్మలను చిన్నారుల మూత్రంతో తడిపి.. డెన్లు, నదీ ప్రాంతాల్లో ఏర్పాటుచేశారు. ఉచ్చులోకి లాగేందుకు ప్రయత్నిస్తున్నారు."ఈ స్థావరాలను మారుస్తున్నాయి. రాత్రిపూట గుహలను చేరుతున్నాయి. అందుకే తప్పుదారి పట్టించి.. ఉచ్చులు/బోనుల వైపు సాధారణంగా ఈ తోడేళ్లు చిన్నారుల పైనే అందుకే పిల్లలని భ్రమించేలా రంగుల బొమ్మలకు వారి దుస్తులు వేసి.. వాటిని చిన్నారుల మూత్రంతో తడిపాం. వీటితో పాటు థర్మల్ డ్రోన్లతో ట్రాక్ చేస్తున్నాం" అని డివిజనల్ అటవీశాఖ అధికారి అజిత్ ప్రతాప్‌సింగ్ మీడియాకు తెలిపారు.

## 700 మంది మృతుల అవశేషాలకు అధికారిక అంత్యక్రియలు

తెలంగాణవీణ అంతర్జాతీయం :పోలండ్‌లో ఘటన రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీ జర్మనీ చేతిలో సామూహికహత్యాకాండలో బలైన బాధితులుఇటీవల 700 మందికిపైగా మృతుల అవశేషాలను వెలికి తీసిన పోలండ్ ప్రభుత్వం సోమవారం అధికారిక లాంఛనాలతో ఖననం

## ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం శ్రీధర్ బాబు

తెలంగాణవీణ హైదరాబాద్: వర్షాలకు నష్టపోయిన ప్రాంతాలపై అధికారులతో రివ్యూ చేశాం: శ్రీధర్‌బాబు8 జిల్లాలలపై తీవ్ర వర్ష ప్రభావం పడింది వర్షాలతో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటాం నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందిఅత్యవసరమైతే తప్పా ప్రజలు బయటకు రావొద్దు అధికారులందరూ ఫీల్డ్‌లో ఉండి పరిస్థితులను సమీక్షించాలి: శ్రీధర్‌బాబు